క్రీడలతో మానసికోల్లాసం

పరుగు పోటీలో పాల్గొన్న ఉద్యోగులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక, మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎక్సైజ్ విభాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉప కమిషనర్ బి.శ్రీలత తెలిపారు. ఏలూరులో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్పోర్ట్స్ మీట్‌ను శ్రీలత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉప కమిషనర్ ఎస్.ఆవులయ్య, పశ్చిమ గోదావరి జిల్లా ఇన్‌ఛార్జి ఎస్.ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our BHIMAVARAM BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT T	50	10,000	5,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000

Please Contact Branch Manager **Mr.A.MADHAVA RAO**, for further details.
Mobile No. 91549-87870, Landline: 08816-224967.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426. ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru@gov.in

సీల్డు మరియు ఈ-టెండరు ప్రకటన (3వ పిలుపు)

Short Tender Notice E-103664-REV65-PRSD0MISC/1/2025-G1 తేది: 06-03-2026

శ్రీ స్వామి వారి దేవస్థాన 'ప్రసాదముల తయారీ విభాగము' నందు అవసరమగు దినసరుకులు దేవస్థానము వారి నుండి తీసుకొని Piece Rate (టెండర్ షెడ్యూల్ నందు కోరిన విధముగా) పద్ధతిపై "పెద్ద లడ్డు, చిన్న లడ్డు, పులిహోర, చక్కెర పొంగలి, వడ" మొదలగు ప్రసాదములు శుచిగా, శుభ్రముగా తయారుచేసి కొండపైకి అప్పగించుటకు గాను తేది.01-04-2026 నుండి 31-03-2028 వరకు ఆసగా రెండు సంవత్సరాల కాల పరిధికి (ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ పరిధిలో గల సంయుక్త/డిప్యూటీ కమిషనరు క్యాడర్ ఆలయాలలో ప్రసాదములు తయారీ పని కాంట్రాక్ట్ నందు గడిచిన 5 సంవత్సరములలో నిదేని 2 సంవత్సరములు అనుభవము కలిగియున్న కాంట్రాక్టుదారుల నుండి) ఈ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు కొరకు కార్యాలయ పనివేళలో 'ప్రసాదముల విభాగము' వారిని సంప్రదించవచ్చును. www.apeprocurement.gov.in అను వెబ్‌సైట్‌లో తెలుసుకోగలరు. ఫోన్: 99593 86888, 08829 271427. ✧ టిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది:07-03-2026 ఉ॥ గం॥10.30 నుండి ✧ టిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది:17-03-2026 మ॥ 1.00 గం॥ వరకు ✧ టెండరు రూపు టిడ్ దాఖలు చేయుటకు ముగింపు తేది:17-03-2026 సా॥ 5.00 గం॥ల లోపు.

శ్రీ యస్.వి. సుధాకరరావు, అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి
సం/- యర్రంశెట్టి భద్రాజి, కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ శ్రీ ప్రకాష్ ఎంటర్ ప్రైజెస్, ప్రొపైటర్షిప్ సంస్థను మేనేజింగ్ పార్ట్‌నర్ & పార్ట్‌నర్ : శ్రీ మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్ & శ్రీమతి మత్తిరెడ్డి నాగ భాగ్య వీర లక్ష్మి కుమారి, క్రింది అంతస్తు, డి.నెం.9-10, కె.ఎన్. రోడ్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534102. శ్రీ మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్, తండ్రి : శ్రీ బాబిరాజు, డి.నెం.12-5-1/11, రామకృష్ణ పరమహంస వీధి, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534102. శ్రీమతి మత్తిరెడ్డి నాగ భాగ్య వీర లక్ష్మి కుమారి, భర్త : శ్రీ మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్, డి.నెం.12-5-1/11, రామకృష్ణ పరమహంస వీధి, కొబ్బరితోట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534102. డిమాండ్ నోటీసు తేది: 30-09-2022

బకాయి మొత్తం: తేది.30-09-2022 నాటికి రూ.8,06,22,379/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.02-03-2026 నాటికి రూ.13.68 కోట్లు + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్ - 534101, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎన్‌ఆర్‌ఓ, తాడేపల్లిగూడెం, ప్రకాశం రోడ్డు, జూబ్లీ రోడ్డు, ప్రస్తుత వార్డు నెం.26, పాత వార్డు నెం.4, డి.నెం.2-16-25 దగ్గర, కొత్త ఆర్.ఎస్.నెం.391, పాత ఆర్.ఎస్.నెం.155 లోని 1205 చ॥గజాలు (607.5 చ॥గజాలు + 597.5 చ॥గజాలు) విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాట్ యావత్తు ఆస్తి శ్రీ మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్, తండ్రి : బాబిరాజు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : కో-ఆపరేటివ్ బ్యాంక్ & పసల సూర్య చంద్రరావు గార్ల స్థలం, దక్షిణం : కృష్ణ బాలాజీ & కృష్ణ బాలాజీ థియేటర్ యొక్క స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.

ఆస్తి-1 : SBINSRIPRAKASH01: ఆంధ్రప్రదేశ్ - 534101, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, ప్రస్తుత వార్డు నెం.26, కొత్త ఆర్.ఎస్.నెం.391 లోని 1205 చ॥గజాల మొత్తంలో ఉత్తరం వైపు ఉన్న 597.5 చ॥గజాలు (వాల్యుయేషన్ కొరకు పరిగణించబడిన వాస్తవ కొలత ప్రకారం విస్తీర్ణం 568 చ॥గజాలు) విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాట్ ఆస్తి తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన రిజిష్టరు డాక్యుమెంట్ నెం.6908/2004, తేది.22.11.2004 ప్రకారం శ్రీ మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్, తండ్రి : బాబిరాజు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : పసల సూర్య చంద్రరావు గారి స్థలం, దక్షిణం : కృష్ణ బాలాజీ & కృష్ణ బాలాజీ థియేటర్ యొక్క స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్ గారి స్థలం.

రిజర్వు ధర : రూ.3,97,00,000/- ధరావత్తు : రూ.39,70,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-2 : SBINSRIPRAKASH02: ఆంధ్రప్రదేశ్ - 534101, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, ప్రస్తుత వార్డు నెం.26, కొత్త ఆర్.ఎస్.నెం.391 లోని 1205 చ॥గజాల మొత్తంలో దక్షిణం వైపు ఉన్న 607.5 చ॥గజాలు (వాల్యుయేషన్ కొరకు పరిగణించబడిన వాస్తవ కొలత ప్రకారం విస్తీర్ణం 597 చ॥గజాలు) విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాట్ ఆస్తి తాడేపల్లిగూడెం ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన రిజిష్టరు డాక్యుమెంట్ నెం.3844/2009, తేది.12.08.2009 ప్రకారం శ్రీ మత్తిరెడ్డి సూర్య ప్రకాశ్, తండ్రి : బాబిరాజు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : కో-ఆపరేటివ్ బ్యాంక్ & పసల సూర్య చంద్రరావు గార్ల స్థలం, దక్షిణం : మత్తిరెడ్డి భాస్కరరావు గారి స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.3,78,00,000/- ధరావత్తు : రూ.37,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 25-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:07-03-2026 నుండి 24-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక -2 : అదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నదో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:02-03-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 96669 09050.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1) ఋణగ్రహీతలు : 1) శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పల రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ స్కూల్ పక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం-534201, పశ్చిమగోదావరి జిల్లా. మరొక చిరునామా : డి.నెం. 2-22-310/242C, ఫ్లాట్ నెం.101, నిత్యస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, అల్లా గుట్ట సొసైటీ, విజేత డిగ్రీ కళాశాల దగ్గర, JNTU ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. మరొక చిరునామా : ఆర్ ఎస్. నెం.579/1E, ఫ్లాట్ నెం.4, డి. నెం. 25-9-225, వార్డు నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానితిప్ప రోడ్, భీమవరం మండలం, భీమవరం-534 202, పశ్చిమగోదావరి జిల్లా. 2) శ్రీమతి రుద్రరాజు కృష్ణవేణి, భర్త : వెంకట హరి కృష్ణం రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ స్కూల్ పక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం-534 201, పశ్చిమగోదావరి జిల్లా. మరొక చిరునామా : డి.నెం. 2-22-310/242C, ఫ్లాట్ నెం.101, నిత్యస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, అల్లా గుట్ట సొసైటీ, విజేత డిగ్రీ కళాశాల దగ్గర, JNTU ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500 072. మరొక చిరునామా : ఆర్ ఎస్. నెం.579/1E, ఫ్లాట్ నెం.4, డి. నెం. 25-9-225, వార్డు నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానితిప్ప రోడ్, భీమవరం మండలం, భీమవరం-534202, పశ్చిమగోదావరి జిల్లా.
డిమాండ్ నోటీసు తేది: 13.01.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.31,24,773/-
ప్రస్తుత బకాయి మొత్తం : తేది.23.02.2026 నాటికి రూ.36,38,926.74/- + తేది.24.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

స్థిరాస్తి వివరములు

శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పల రాజు గారు తనఖా ఉంచిన స్థిరాస్తి రిజిష్టర్ సేల్ డీడ్ నెం. 6498/2018, తేది.24.10.2018 ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్, భీమవరం నందు రిజిష్టర్ చేయబడినది : ఆంధ్రప్రదేశ్-534202, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం S.R.O. పరిధి మరియు భీమవరం మున్సిపల్ ఏరియా, గొల్లవాని తిప్ప రోడ్, ప్రకాష్ నగర్, వార్డు నెం.29, ఆర్ ఎస్ నెం. 579/1E నందు విస్తీర్ణం ఎ. 2-02 సెంట్లులోని విస్తీర్ణం ఎ. 0-45 సెంట్లులోని విస్తీర్ణం 163.33 చ॥గ॥లులోని ప్లాట్ నెం.4 తో ఉన్న స్థలం నందు కొత్తగా నిర్మించిన జి+3 రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ భవనం డి నెం.25-9-225, ఎలక్ట్రికల్ సర్వీస్ HSC నెం.061155 తో శ్రీ రుద్రరాజు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ రుద్రరాజు అప్పల రాజు గారికి చెందినది. డాక్యుమెంట్ నెం. 6498/2018, తేది.24.10.2018 ప్రకారం హద్దులు స్థలం హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు - 30'-00", దక్షిణం: ప్లాట్ నెం.15 లోని దంతులూరి లక్ష్మి గారి స్థలం - 49' - 00", పడమర: ప్లాట్ నెం.08 లోని దంతులూరి లక్ష్మి గారి స్థలం - 30'- 00", ఉత్తరం: ప్లాట్ నెం.03 లోని దంతులూరి సత్య సూర్యనారాయణ రాజు గారి స్థలం - 49'-00". తెలిసిన జంఝాటములు: - లేవు-

రిజర్వు ధర : రూ.37,79,000/- ధరావత్తు : రూ.3,77,900/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 09-04-2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.09-03-2026 నుండి తేది 08-04-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎన్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎన్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నదో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 24.02.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫోన్ కొట్టు.. ఒత్తిడికి చెక్‌పెట్టు

ముదినేపల్లి, ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: 'ముదినేపల్లికి చెందిన విద్యార్థి ఇంటర్ చదువుతున్నాడు. పరీక్షల సమయం దగ్గరపడటంతో తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. పరీక్షలంటే భయం ఏర్పడింది. ఎక్కడ అనుత్తీర్ణుడవుతాడేమోనని పరీక్షలకు హాజరు కావడానికి నిరాకరించాడు. తల్లిదండ్రులు ఎంత నచ్చచెప్పినా ఆ భయం పోకపోవడంతో మానసిక వైద్య నిపుణుడి వద్దకు తీసుకువెళ్లగా తనలో దాగున్న భయం పోగొట్టుకుని పరీక్షలు రాస్తున్నాడు.

పరీక్షల వేళ టెలీమానస్‌తో సత్ఫలితాలు

☛ ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాగా, త్వరలోనే పదో తరగతి, మిగిలిన తరగతులు, డిగ్రీ, ఇంజినీరింగ్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఏడాదంతా చదివినా ఎక్కువగా విద్యార్థులకు పరీక్షలంటే ఒత్తిడి, భయం వెంటాడుతుంటాయి. ఈ సమయంలో సరైన కౌన్సెలింగ్ ఇస్తేనే వారు అవి వీడి ఉత్సాహంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వైద్య నిపుణులు అందుబాటులో ఉండరు. వారికోసం వ్యయ ప్రయాసలకు ఓర్చి పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం టెలీమానస్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రత్యేకంగా కేటాయించిన టోల్‌ఫ్రీ నంబరు ద్వారా విద్యార్థులు కాల్ చేయవచ్చు. సకాలంలో కౌన్సెలింగ్ పొంది ఒత్తిడిని, భయాన్ని దూరం చేసుకోవచ్చు.

టోల్‌ఫ్రీ నంబరు ఇదీ..

టెలీమానస్‌కు సంబంధించిన టోల్ ఫ్రీ నంబరును 14416 లేదా 1-800-891-4416ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికి ఫోన్ చేయగానే ముందు భాష, రాష్ట్రం ఎంపిక చేసుకుంటే తెలుగులోనే వినవచ్చు. మానసిక వైద్యులు, సైకాలజిస్ట్, రెగ్యులర్ వైద్యులు అందుబాటులో ఉంటారు. 24 గంటలు ఈ నంబరు పనిచేస్తుంది. ఏ సమయంలో ఫోన్ చేసినా సమాధానమిస్తారు.

కౌన్సెలింగ్ అందించి..

టెలీమానస్‌కు ఎవరైతే ఫోన్ చేస్తారో వారి సమస్య అడిగి తెలుసుకుంటారు. వారికి అవసరమైన కౌన్సెలింగ్ ఇస్తారు. సమస్య నుంచి బయటపడటం ఎలాగో చెబుతారు. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి నుంచి బయట పడే విషయాలపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థుల తమ భవిష్యత్తును మంచిగా మలచుకునే సలహాలు, సూచనలు ఇస్తారు. ముఖ్యంగా ఎక్కువ సమస్య ఉన్న విద్యార్థుల వివరాలను సమీపంలో ఉన్న మానసిక విభాగం వైద్యులకు పంపి పర్యవేక్షణ చేసేలా చూస్తారు.

మత్స్యశాఖ అధికారులతో 'ఫోన్ ఇన్' నేడు

కలిదిండి, న్యూస్‌టుడే: ఆక్వా సాగులో మంచి యాజమాన్య పద్ధతులు తెలుసుకోవాలి అనుకుంటున్నారా? రొయ్యల పెంపకంలో సమస్యలు ఎదుర్కొంటున్నారా..? పిల్ల ఎంపిక, నీటి యాజమాన్యం, మట్టి, నీటి పరీక్షలు, వ్యాధులు అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు - మీ తోడు' అవకాశం కల్పిస్తోంది. మత్స్యశాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి బి.రాజ్‌కుమార్, వెంకటరామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త ఎ.దేవీ వరప్రసాద్ రెడ్డితో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు చేయాల్సిందల్లా మీ సమస్యలు, సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఇక్కడ పేర్కొన్న ఫోన్ నంబరును సంప్రదించండి.

తేదీ: 07.03.2026 (శనివారం)	సమయం: ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు	ఫోన్ నంబరు 94408 14730

ఎఫ్ఆర్ఎస్‌లో నేటి నుంచి శిక్షణ

ఉండి, న్యూస్‌టుడే: మత్స్య సాగులో ఆధునిక పద్ధతులపై శిక్షణ తరగతులు శనివారం నుంచి ప్రారంభమవుతాయని ఉండి మత్స్య పరిశోధన స్థానం (ఎఫ్ఆర్ఎస్) ప్రధాన శాస్త్రవేత్త ఎ.చంద్రశేఖరరావు తెలిపారు. బిహార్‌లో మత్స్య శాఖకు చెందిన 25 మంది అధికారులు పాల్గొంటారని, ఈ నెల 13 వరకు శిక్షణ, క్షేత్ర ప్రదర్శనలు ఉంటాయని వివరించారు.

పేర్లు నమోదు చేసుకోండి

ఉండి, న్యూస్‌టుడే: చేపల పెంపకంలో మెరుగైన యాజమాన్య పద్ధతులపై ఈ నెల 13 నుంచి 17 వరకు కేవీకేలో నిర్వహించే శిక్షణ తరగతులకు ఆసక్తి గల రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు కోరారు. చరవాణి నంబర్లు 99896 23823, 95736 69864లో సంప్రదించాలని ఆయన సూచించారు.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

జస్టిస్ హరినాథ్‌కు స్వామివారి చిత్ర పటాన్ని అందజేస్తున్న ఈవో భద్రాజీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ కుటుంబ సమేతంగా గురువారం రాత్రి సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో ఆయనకు అర్చకులు, పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈవో వై. భద్రాజీ శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు.

94.8 శాతం హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 52 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం జరిగాయని డీఐఈవో జి.ప్రభాకరరావు తెలిపారు. జనరల్, ఒకేషనల్ విద్యార్థులు 6229 మందికి 5906 మంది హాజరు కావడంతో 94.8 శాతం నమోదైందని చెప్పారు.

13 నుంచి అఖిల భారత స్థాయి నాటిక పోటీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 16 వరకు అఖిల భారత స్థాయి 12వ వార్షికోత్స